క్లుప్తంగా

డీసీఈబీ సెక్రటరీగా వంశీరాజ్

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు(డీసీఈబీ) సెక్రటరీగా ఎమ్మార్‌పల్లి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వంశీరాజ్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ గురువారం జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ) డాక్టర్ వి.శేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన డీసీఈబీ సెక్రటరీగా అదనపు బాధ్యతలను తీసుకున్నారు.

రెక్టార్ పదవిని దళితులకు కేటాయించాలి



ఎస్వీయూ వీసీకి వినతి పత్రం సమర్పిస్తున్న వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ నేతలు

తిరుచానూరు: ఎస్వీ యూనివర్సిటీలో ఖాళీగానున్న రెక్టార్ పదవిని అర్హత కలిగిన దళిత అధ్యాపకులకు కేటాయించాలని వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు ఎం.ప్రవీణ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఎస్వీయూలోని వర్సిటీ వీసీని కలిసి వినతి పత్రం సమర్పించారు. వీరిలో యూనియన్ నాయకులు నరేష్, ముని, హేమచంద్, అక్బర్, చరణ్, గౌతమ్, చందు, పవన్, మోహన్, రాకేష్ ఉన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజానాట్య మండలి, సీపీఐ నేతలు

తిరుపతి కల్చరల్: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి వ్యవస్థాపకుల్లో ఒక్కరైన గరికపాటి రాజారావు స్మారకార్థం తీసుకొచ్చిన క్యాలెండర్ –2023ను గురువారం ఆవిష్కరించారు. ప్రజానాట్య మండలి రూపొందించిన ఈ క్యాలెండర్‌ను సీపీఐ కార్యాలయం ఆవరణలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.విజయలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా నేతలు నదియా, మంజుల, ప్రజానాట్య మండలి నేతలు శ్రీనివాసులు, నాగరాజు, సూరి, సుబ్బు, నాగభూషణం, ఉదయ్‌కుమార్, ఏఐవైఎఫ్ నేతలు పాల్గొన్నారు.

థైరాయిడ్ పరీక్ష యంత్రం ప్రారంభం



యంత్రాన్ని ప్రారంభిస్తున్న వైద్యాధికారులు

తిరుపతి తుడా: ఎస్వీ వైద్య కళాశాల బయోకెమిస్ట్రీ విభాగంలో థైరాయిడ్ హార్మోనుల పరీక్ష చేసే అత్యాధునిక బేక్‌మెన్ కూల్టర్ ఆటో అనలైజర్ యంత్రమును ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ చేతులమీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా రోగులకు వివిధ రకాలైన 50 రక్త పరీక్షలు చేయవచ్చని తెలిపారు. సుమారు రూ.16 లక్షల విలువగల అత్యాధునిక అనలైజర్ అందుబాటులోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర దేవి, బయో కెమిస్ట్రీ నాన్ మెడికల్ డెమోన్‌స్ట్రేటర్ సురేష్ బాబు, నాన్ మెడికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, నాన్ మెడికల్ డెమోన్‌స్ట్రేటర్ ఏ.గిరిబాబు, బయో కెమిస్ట్రీ విభాగ ఫ్యాకల్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జల్లికట్టు నిర్వహిస్తే చర్యలు



రంగంపేటలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

చంద్రగిరి: జల్లికట్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాయని, సంక్రాంతి పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా ఎక్కడైనా జల్లికట్టును నిర్వహిస్తే సంబంధిత పశువుల యజమానులపై చర్యలు తీసుకుంటామని సీఐ ఓబులేసు హెచ్చరించారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో మూడోరోజు పశువుల పండుగ నాడు మండలంలోని జల్లికట్టుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. జల్లికట్టు నిర్వహించకూడదంటూ మండల వ్యాప్తంగా వాల్‌పోస్టర్లను అతికిస్తున్నట్లు వివరించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఆర్థిక సాయం

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పళ్లికొండేశ్వరస్వామి ఆలయంలో డోలు విద్వాంసుడు రవి ఉద్యోగి 3 నెలల క్రితం మరణించాడు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసి రూ.15 వేల చెక్కును గురువారం నాగలాపురంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అందజేశారు.



ఆట పోటీల్లో పాల్గొన్న టీటీడీ ఉద్యోగస్తుల కుటుంబ సభ్యులు



సంక్రాంతి సంబరాల్లో గోపూజ చేస్తున్న అతిథులు, మహిళలు



రుయా ఆస్పత్రిలో ముగ్గుల పోటీల్లో మహిళలు

సంస్కృతి సంప్రదాయాల ప్రతీక సంక్రాంతి

తిరుపతి కల్చరల్: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని తిరుపతి అర్బన్ జిల్లా అడిషనల్ ఎస్పీ విమలకుమారి తెలిపారు. రాస్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం భవాని నగర్‌లోని క్లస్టర్‌లో సంక్రాంతి సంబరాలు వేడుకగా నిర్వహించారు. క్లస్టర్ అంతా పచ్చటి తోరణాలు, రంగురంగుల రంగవల్లికలు, గొబ్బెమ్మలు, పాడి పంటలతో కళకళలాడింది. భోగి మంటల వెలుగులు, గంగిరెద్దులు, హరిదాసులతో సందడి చేశారు. దీనికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేసి సంబరాలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మన తెలుగు వారి పండుగల విశిష్టతను తెలియజేసే ఇలాంటి సామాజిక కార్యక్రమాల ద్వారా మహిళలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం రాస్ పొదుపు సంఘాల సంచాలకుడు వి.నాగరాజు మాట్లాడుతూ కుల, మత బేధాలకు అతీతంగా మహిళలకు సామాజిక కార్యక్రమాల్లో ఆసక్తి పెంచి తద్వారా వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అమ్మకు వందనం, అక్షరాభ్యాసం, చిన్న పిల్లలకు బోగిపండ్లతో దీవెనలు అందించి, భోగి మంటలు చేసి సంబరాలు జరుపుకున్నారు. ముక్కోటి దేవతలు కొలువైన గోవును పూజించారు. కోడి పందాలు ఆడించడంతోపాటు పేదలకు బియ్యం, చేతికర్రలు, దుప్పట్లు పంపిణీ చేశారు.



సంక్రాంతి కానుకను పంపిణీ చేస్తున్న ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



పిల్లలకు భోగిపండ్లతో దీవెనలు అందిస్తున్న అతిథులు

పేదల జీవితాల్లో కొత్త వెలుగులు

తిరుపతి మంగళం: సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, బోగభాగ్యాలు కలగాలని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కోరుకున్నారు. మంగళం పంచాయతీలోని సప్తగిరినగర్, రణధీర్‌పురం, తిరుమలనగర్, ప్రజలకు గురువారం ఎంపీపీ మోహిత్‌రెడ్డి సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పేదలకు సంక్రాంతి కానుక అందిస్తున్నట్లు ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి నగర్ పంచాయతీ అధ్యక్షులు, ఉపసర్పంచ్ అశోక్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాసీమ్‌బాషా, వార్డు మెంబర్ మురగేష్ తదితరులు పాల్గొన్నారు.

పండుగను సంతోషంగా జరుపుకోవాలి

రామచంద్రాపురం: ప్రతి ఒక్కరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలో 10,563 కుటుంబాలకు గురువారం సంక్రాంతి కానుకలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలోనూ ప్రజలను ఆదుకోవడంలోనూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సీపురం ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, చిట్టిబాబు, వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వినాయకనగర్‌లో...

తిరుపతి అలిపిరి: సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని టీటీడీ ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి వినాయక నగర్‌లో గురువారం వేడుకగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 10 నుంచి 14 వరకు ఈ పోటీలు ఉంటాయని తెలియజేశారు. టీటీడీ ఉద్యోగస్తుల కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

రుయా ఆస్పత్రిలో..

తిరుపతి తుడా: రుయా ఆస్పత్రిలోని ఎముకలు, కీళ్ల విభాగంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఎముకలు, కీళ్ల విభాగధిపతి డాక్టర్ హరిబాబు ఆధ్వర్యంలో గురువారం వైద్య సిబ్బంది సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి వివిధ రకాల ముగ్గులు వేసి రుయా హాస్పిటల్ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకొచ్చారు. హరిబాబు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలతో సంక్రాంతి సందడి నెలకొందని చెప్పారు. రోగులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఎముకలు కీళ్ల వార్డులోని ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఇలాంటి పోటీల వలన ఒత్తిడి నుంచి ఉపశమనం పొంది మంచి వైద్య సేవలు అందించేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు కిరణ్ కుమార్, సూర్య నారాయణ, యామిని విశ్వప్రియ, లావణ్య ఫిజియోథెరపిస్ట్ వికాస్, ఎముకలు కీళ్ల విభాగం యూజీ, పీజీ వైద్య విద్యార్థులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, రుయా ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్ నిధులతో మెరుగైన రోడ్లు



పాకాల: గుంతలు పడిన రోడ్డులో మరమ్మతులు చేస్తున్న కార్మికులు

చంద్రగిరి: స్థానిక బీడీ కాలనీ, దివ్యాంగుల కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మండల పరిషత్ నిధుల మంజూరుకు ఆదేశించారు. ఈ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి జెడ్పీటీసీ సభ్యుడు చిల్లకూరి యుగంధర్ రెడ్డి, సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి కలిసి ఎంపీపీ మావిళిరెడ్డి హేమేంద్రకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దృష్టికి గతంలోనే తీసుకెళ్లారు. అప్పుడే స్పందించిన ఎమ్మెల్యే మండల పరిషత్ నిధుల ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన సీసీ రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. ఈ క్రమంలో స్థానిక ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి మూడు రోజులుగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు.



చంద్రగిరి: సీసీ రోడ్డు నిర్మాణ పనులు

దెబ్బతిన్న బీటీ రోడ్లకు మరమ్మతులు

పాకాల: మండల పరిధిలో వర్షాల కారణంగా దెబ్బతిన్న బీటీ రోడ్లకు మరమ్మతులు నిర్వహించనున్నట్లు ఆర్‌అండ్‌బి ఏఈ మాధవన్ తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బందికరంగా గుంతలు పడిపోయిన బీటీ రోడ్లకు ప్యాచ్ వర్క్ చేస్తున్నట్లు వివరించారు. రోడ్డులో గుంతలు పడి నీరు నిలిచిపోయే పరిస్థితి ఉన్న గుంతలకు కంకర, తారు వేసి ప్యాచ్ వర్క్ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో నేంద్రగుంట–దామలచెరువు డబుల్ రోడ్డు రెన్యూవల్‌కి ప్రపోజల్ పంపామని, త్వరలోనే పూర్తిగా రోడ్లు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

ముగ్గురికి పీహెచ్‌డీ



సుబ్బరాయుడు

తిరుపతి తుడా: స్విమ్స్ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ విభాగంలో పరిశోధనలు నిర్వహించిన సుబ్బరాయుడికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టాను ప్రదానం చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. స్విమ్స్ బయోటెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ పీవీజీకే శర్మ పర్యవేక్షణలో సుబ్బరాయుడు సమర్పించిన ఈ గ్రంథాన్ని వర్సిటీ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వారు పరిశీలించి పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వనజాక్షమ్మ వెల్లడించారు.

ఎస్వీయూలో..



రాజేష్

తిరుచానూరు: ఎస్వీయూ ఆంగ్ల విభాగంలో పరిశోధక విద్యార్థి దబ్బర రాజేష్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం.దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన ఆచార్య పి.కుసుమ హరినాథ్ పర్యవేక్షణలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు.

'వందేళ్ల కథకు వందనాలు'



పెంచల ప్రసాద్

ఎస్వీ యూనివర్సిటీ తెలుగు అధ్యయన శాఖలో 'వందేళ్ల కథకు వందనాలు–అనుశీలన' అనే అంశంపై సిద్ధాంత గ్రంథం సమర్పించిన మళ్లా పెంచల ప్రసాద్‌కు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథానికి పర్యవేక్షకుడుగా ఆచార్య పేట శ్రీనివాసులురెడ్డి వ్యవహరించారు. పెంచల ప్రసాద్ అనేక పరిశోధనా పత్రాలను వివిధ పత్రికల్లో ప్రచురించారు.

ఆకట్టుకుంటున్న ఎమ్మెల్యే కార్యాలయం



చంద్రగిరి: సమస్యలపై ప్రజలు తన వద్దకు రాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే కార్యాలయాలను ఏర్పాటు చేశారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఒక పీఆర్‌ఓతో కార్యాలయంలో నిరంతరం ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించి, వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మండల పరిధిలోని ఏ.రంగంపేటలో పార్టీ కార్యాలయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కార్యాలయానికి వచ్చే ప్రజలను ఆకట్టుకునేలా రెండు వైపులా పచ్చని చెట్లు, గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ఎడ్ల బండి, చక్రాలను ఏర్పాటు చేశారు. ప్రజలు, వాహనదారులు కార్యాలయాన్ని చూసి చాలా అందంగా అలంకరించారంటూ కితాబులిస్తున్నారని డివిజన్ అధ్యక్షుడు భోస్ చంద్రారెడ్డి తెలిపారు.

18 నుంచి సీఐటీయూ జాతీయ మహాసభలు



సీఐటీయూ జాతీయ మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆ సంఘ నేతలు

తిరుపతి కల్చరల్: బెంగళూరులో ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి పిలుపు నిచ్చారు. యశోదనగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆయన మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ మహాసభలకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వందలాది మంది ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఇందులో భాగంగా 22న జరిగే భారీ బహిరంగసభలో సీఐటీయూ చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాల సుబ్రమణ్యం, అంగేరి పుల్లయ్య, ఆర్.వెంకటేష్, టి.సుబ్రమణ్యం, మురళి, మునిరాజా, దేవ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

'ఎంజీ నెక్ట్స్ జెన్ హెక్టార్ కారు' ఆవిష్కరణ



తిరుపతి కల్చరల్: చెన్నై –బెంగళూరు హైవే, తూకివాకం వద్ద నున్న కెష్విన్ ఆటో మోటార్స్ వారి ఎంజీ కార్ షోరూంలో గురువారం నూతన ఎంజీ నెక్ట్స్ జెన్ హెక్టార్ కారును ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ పి.రవి ఆవిష్కరించారు. కెష్విన్ ఆటో మోటార్స్ ఎండీ ఆర్.ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ షోరూంలో ఆవిష్కరించిన ఎంజీ నెక్ట్స్ జెన్ హెక్టార్ కారు ఆధునిక టెక్నాలజీతో రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం జనరల్ మేనేజర్ రమేష్‌బాబు, సర్వీస్ జనరల్ మేనేజర్ ఆర్ఎల్ఎన్ రావు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో సినీనటుడు కార్తికేయ

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ప్రముఖ సినీనటుడు కార్తికేయ తన సతీమణితో కలిసి దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం పలికారు. స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

తిరుపతి కల్చరల్: తన ప్రసంగంతో ప్రపంచానికి భారతీయ దేశ విశిష్టతను తెలియజేసిన స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని రామకృష్ణ మిషన్ ఆశ్రమ స్వామి సుకృతానంద తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గురువారం ఎస్వీ మెడికల్ కళాశాల సర్కిల్లోని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి యువతకు స్వామి వివేకానంద సందేశంపై ప్రసంగించారు. అనంతరం స్వామి సుకృతానంద మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ప్రసంగం, సందేశాల ద్వారా దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి విశ్వరాజానంద, డాక్టర్ జీఎస్.ప్రసాద్, ప్రొఫెసర్ పీవీ.రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, కరుణానిధి, గంగవరం శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రసంగిస్తున్న ఆశ్రమ కార్యదర్శి స్వామి సుకృతానంద, నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

సంస్కార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

సంస్కార్ ఫౌండేషన్, కపిలేశ్వర పురోహిత సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ఎదురుగానున్న వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానికులకు భగవద్గీత, స్వీట్లు పంపిణీ చేశారు. సంస్కార్ ఫౌండేషన్ అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

తిరుపతి గాంధీ రోడ్డు: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న వివేకానంద విగ్రహానికి బీజేపీ నాయకులు గుండాల గోపినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పుష్పాంజలి ఘటించారు. నాయకులు అక్కినపల్లి మునికృష్ణ యాదవ్, కవిత విజయ్ కుమార్ రెడ్డి, రవి ప్రసాద్, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.